క్లుప్తంగా

నేడు వాకాడుకు మంత్రులు పెద్దిరెడ్డి, కాకాణి రాక

వాకాడు : మండల కేంద్రమైన వాకాడులోని అశోక్ స్తంభం కూడలిలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందులో ముఖ్య అతిథులుగా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొననున్నట్టు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి తెలిపారు. విగ్రహావిష్కరణ అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన ఆర్‌బీకేలు, సచివాలయాలు, హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విలువిద్యలో జాతీయ స్థాయికి ఎదగాలి



క్రీడాకారునికి విలువిద్య కిట్ అందజేస్తున్న రామోహన్‌రావు, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి

గూడూరు రూరల్: విలువిద్యలో జాతీయ స్థాయికి ఎదిగి గూడూరుకు మంచి పేరు తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి కోరారు. పట్టణంలోని సీఎస్‌ఎం పాఠశాల పదవ తరగతి విద్యార్థి లోకేష్ ఇటీవల విలువిద్య పోటీలో ప్రతిభ చూపాడు. దీంతో అతనికి మంగళవారం ఆడిటర్ రామోహన్‌రావు శిక్షణ కోసం రూ.15 వేల విలువైన విలువిద్య కిట్ అందజేశాడు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు చేయూత ఇవ్వడానికి ముందుకు వచ్చిన రామోహన్‌రావును అభినందించారు. రామోహన్‌రావు, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, పీఈటీ సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు నాసిన నాగులు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ



మృతుడి కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఐ కేర్ సిబ్బంది

గూడూరు రూరల్ : గూడూరు పట్టణం గమ్మళ్ల పాళెం ప్రాంతానికి చెందిన రాజా నాగేశ్వరరావు(72) మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సునీతా సేవా సంస్థ నిర్వాహకులు సారంగం సులక్ష్మీ, శ్రీనివాసులు గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానానికి అంగీకరింపజేశారు. ఈ క్రమంలో నెల్లూరు మోడ్రన్ ఐ కేర్ ద్వారా మృతుని నేత్రాలు సేకరించారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు



దొరవారిసత్రం : మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో మంగళవారం సీఐ జగన్మోహన్ రావు, ఎస్‌ఐ తిరుమలరావు ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాలతో డీసీసత్రం, ఏకొల్లు, బూదూరు, తనియాలి తదితర గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలూ తీసుకుంటోందన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు

దొరవారిసత్రం : వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతానికి ఎక్కడా తాగునీటి సమస్య లేదన్నారు. ఏవో జ్యోతిర్మయి, ఉద్యాన వన శాఖ అధికారిణి యామిని మాట్లాడుతూ తుపాన్‌లో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద విత్తనాలు అందజేశామన్నారు. ఇరిగేషన్ ఏఈ రమేష్ మాట్లాడుతూ వరదలకు దెబ్బతిన్న ఏడు చెరువు కట్టలకు మరమ్మతులు చేయించినట్టు చెప్పారు. వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో శివరాజు, పశువైద్యాధికారిణి శ్రీదేవి, ట్రాన్స్‌కో ఏఈ జగదీష్, డీటీ గోపీనాథ్‌రెడ్డి, డీఈ రమణ, పద్మమ్మ, అంకమ్మ, భాస్కరయ్య, కృష్ణయ్య, మోహన్, నవీన పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయంలో మంగళవారం ఆలయ ధర్మకర్త కోటూరు సాయిరామ్ ప్రసాద్ పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆలయ వ్యవస్థాపకులు కోటూరు వెంకట్రాయలు వర్ధంతి సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం చేశారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

తిరుగులేని శక్తిగా వైఎస్సార్‌సీపీ

- వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తాం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



కేక్‌ను కట్ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి



నాయుడుపేట : నాయకులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

వెంకటగిరి(సైదాపురం) : వైఎస్సార్ సీపీ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఉందని, వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తామని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్‌జేఆర్ భవనంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అన్నింటా విజ యం సాధించి తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా చరిత్ర సృష్టించబోతున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కాభానుప్రియ, జిల్లా గ్రంథాలయాల కమిటీ అధ్యక్షురాలు దొంతుశారద, పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు బాలయ్య, ఉమామహేశ్వరి, విప్ లక్ష్మి, ధనియాల రాధ, నేతలు చిట్టేటి హరికృష్ణ, ఎల్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కోటలో..

కోట : వైఎస్సార్ సీపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందని నేతలు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం వంజివాకలో ఘనంగా నిర్వహించారు. సిద్ధవరం పీఏసీఎస్ చైర్మన్ పాదర్తి రాధాక్రిష్టారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దువ్వూరు సాయిక్రిష్టారెడ్డి, రాంబాబు, పెంచలయ్య పాల్గొన్నారు.



గూడూరు రూరల్ : వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

గూడూరులో..

గూడూరు రూరల్ : వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గూడూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బనిగేసాహెబ్ పేటలోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పూల మాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి, కోడూరు మీరారెడ్డి, బత్తిన విజయకుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు రెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, బాబురెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పూర్ణచంద్ర, మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహీద్దీన్, సచివాలయాల కన్వీనర్ సుప్రియ, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, ఆల్తాఫ్, అశోక్‌రెడ్డి, జనార్ధనరెడ్డి, క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.



దక్కిలి: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో మాట్లాడుతున్న నేతలు

దక్కిలిలో..

దక్కిలి: ప్రజా సేవే అజెండాగా ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్ సీపీ అని జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. దక్కిలిలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేవునివెల్లంపల్లి రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. మాజీ ఎంపీపీ వీ చెంచయ్య, ఎం నారాయణరెడ్డి, బీ భాస్కర్ నాయుడు, డీ రవీంద్రారెడ్డి, జీ శ్రీనివాసులు నాయుడు, కే ప్రభాకర్‌బాబు, ఎస్ కోటేశ్వరరావు, కే వేణుగోపాల్, డీపీ యాదవ్, ఆర్ చిరంజీవి, ఎం శ్రీనివాసులు, బీ రమేష్‌రెడ్డి,శ్రీహరిరెడ్డి, పీ రమణారెడ్డి, మస్తాన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



బాలాయపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న నాయకులు

బాలాయపల్లిలో..

బాలాయపల్లి (దక్కిలి): మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రమేష్ చౌదరి, వెంకటరమణారెడ్డి, రాంబాబునాయుడు, రామతులసి, గోపాల్ యాదవ్, రామ్మూర్తి యాదవ్, బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో...

రాపూరు: రాపూరులో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గ్రంథాలయం వద్ద ఉన్న దివంగత నేత వైఎస్‌ఆర్ విగ్రహానికి పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, డాక్టర్ ఖాదర్‌బాషా, మేడా సునీల్‌కుమార్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, కోటేశ్వరరెడ్డి, రాఘవయ్య, నరసింహారెడ్డి, గౌస్‌పీర్, ఘని, కృష్ణారెడ్డి, రమణయ్య, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, చిన్నమాస్తాన్, బాబు, చరణ్, లీలామోహన్‌రెడ్డి, సుబ్బయ్య తదతరులు పాల్గొన్నారు.



రాపూరు: వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, నారాయణరెడ్డి

నాయుడుపేటలో..

నాయుడుపేట టౌన్ : అన్ని వర్గాల వారికీ అండగా నిలిచే పార్టీ వైఎస్సార్ సీపీ అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండు వద్దనున్న దివంగత మహానేత వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి దివంగత మహానేత వైఎస్సార్ ఆశయాలకు జీవం పోసేలా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ దురాగతాలు ఎక్కువ య్యాయని తెలిపారు. తెనాలికి చెందిన గీతాంజలి అనే మహిళను వేధించి ఆమె ఆత్మహత్య చేసుకునే లా టీడీపీ, జనసేన మూకలు ప్రేరేపించాయని దుయ్యబట్టారు. మహిళలు వైఎస్సార్‌సీపీ పక్షాన ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అకృత్యాలకు చమర గీతం పాడతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ, ఈదా రత్నశ్రీ, నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కరింబాయి చెంచయ్య, కటకం జయరామయ్య, జేసీఎస్ కన్వీనర్లు చదలవాడ కుమార్, కిషోర్ యాదవ్, చంద్రారెడ్డి, దార రవి, గంధవల్లి సిద్ద య్యా, పీ హరినాథ్ రెడ్డి, తన్నమాల రమణయ్య, షేక్ షబ్బీర్, రఫీ, రహమతుల్లా పాల్గొన్నారు.

పేదల సొంత ఇంటి కల నేరవేర్చిన సీఎం జగనన్న

- వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి, ఎంపీ గురుమూర్తి
- లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



మహిళలకు హక్కు పత్రాలు అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి

వెంకటగిరి రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చారని తిరుపతి ఎంపీ ఎం గురుమూర్తి, వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలిపారు. వారు మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో వెంకటగిరి మున్సిపాలిటీ, వెంకటగిరి రూరల్, బాలాయపల్లి, డక్కిలి మండలాలకు చెందిన జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలు అందజేశారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు జగనన్న కాలనీల్లో స్థలాలు ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల ఇస్తున్నారని తెలిపారు. ఇప్పుడు పూర్తి హక్కు కల్పిస్తూ ఉచితంగా స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నట్టు వివరించారు. జరిగిన మేలును గుర్తించి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం జగనన్న ప్రత్యేక నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఆర్డీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పత్రాలతో బ్యాంకు రుణాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, చింతపట్ల ఉమామహేశ్వరి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, బాలాయపల్లి మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, తహసీల్దార్ సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు

సూళ్లూరుపేట రూరల్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. స్థానిక ఎంకేఎం కల్యాణ మండపంలో మంగళవారం మహిళలకు వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట రూరల్ ప్రాంతంలో నాలుగో విడతలో 2,505 మంది మహిళలకు రూ.4.7 కోట్లు, మున్సిపాలిటీలో 1,745 మందికి రూ.3.28 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అనంతరం మహిళలతో కలిసి ఎమ్మెల్యే కిలివేటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్లు చిన్ని సత్యనారాయణ, పోలూరు పద్మ, ఎంపీడీవో చంద్రమౌళి పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం అందించాలి

రాపూరు: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సీడీపీవో సునంద తెలిపారు. ఆమె మంగళవారం మిట్టపల్లి, నవాబుపేట, ఇందిరాకాలనీలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, ఎక్కువగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తున్న బాలామృతాన్ని తీసుకోవాలన్నారు.

మక్కా మసీదులో ఎమ్మెల్యే కిలివేటి ప్రార్థనలు



నమాజు చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్: పట్టణంలోని అమరాగార్డెన్‌లో ఉన్న మక్కా మసీదు వద్ద మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ షబ్బీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు ఇమామ్ ఇస్మాయిల్ దువా చదివి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మసీదు అభివృద్ధి ఎంపీ నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లికార్జున్ రెడ్డి, కటకం జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సేకరణకు కసరత్తు

నాయుడుపేట: మండలంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నట్టు తహసీల్దార్ కె కళ్యాణి తెలిపారు. ఆమె మంగళవారం జర్నలిస్టుల జాబితా, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను పరిశీలించారు. మండలంలోని ప్రభుత్వ భూమిపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని సర్వేయర్లు, వీఆర్‌వోలను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాగర్ల రాజేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు ఆట పాటలతో విద్యనందించాలి

బాలాయపల్లి (దక్కిలి): అంగనవాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటల ద్వారా విద్యను అందించాలని వెంకటగిరి ఐసీడీఎస్ సీడీపీవో శంషాద్ బేగం తెలిపారు. ఆమె మంగళవారం వెంగమాంబపురం అంగనవాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రీ స్కూల్ కిట్, చేతితో తయారు చేసిన ప్రీ స్కూల్ వస్తువులు, చార్టులను ప్రదర్శించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

దక్కిలి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని వడ్ల మోపూరు సెక్టారు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమళ తెలిపారు. ఆమె మంగళవారం దగ్గవోలు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగనవాడీ వర్కర్స్ రాఘమ్మ, గీతా, లత పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

దక్కిలి: మండలంలోని మాధవయ్యపాళెంలో ఓ వ్యక్తి నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ చౌడయ్య తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు మాధవయ్యపాళెంలోని అంకుపల్లి విజయ్‌కుమార్ ఇంటిలో తనిఖీలు చేపట్టామన్నారు. అతని వద్ద 10 మద్యం బాటిళ్లు ఉండగా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళల సంక్షేమమే జగనన్న లక్ష్యం



మహిళలకు చెక్కు అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి

వెంకటగిరి రూరల్ : మహిళల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం ఎంపీ గురుమూర్తితో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెంకటగిరి రూరల్ మండలంలోని మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ చేయూత కింద రూ.3.61 కోట్ల చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సీఎం జగనన్న పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయని వివరించారు. గతంలో చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సు ఉంటేనే పథకాలు అందేవన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. స్టార్ సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ఈరి పెంచలయ్య, ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి, నాయకులు సదారెడ్డి, ఎంపీడీవో నీలకంటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం



మహిళలకు చెక్కు అందజేస్తున్న నాయకులు

సైదాపురం : మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్‌యాదవ్ తెలిపారు. మండలంలోని చాగణం ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 3,146 మందికి రూ.5.37 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మహిళలు వ్యాపారాల్లో రాణించి ఆర్థిక సాధికారత దిశగా పయనించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంలు రాధ, శైలజ వైఎస్సార్ సీపీ కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోగినేని శివకుమార్, మండల నేతలు నలమారు రామ్‌గోపాల్‌రెడ్డి, ఆర్ మూలకొండారెడ్డి, అబ్బిరాజు, సుబ్బారెడ్డి, దయాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, కంభం విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు రమ, పోట్లూరు వెంకటరమణమ్మ, శివయ్య, ఎంపీటీసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4.81 లక్షలు

చిట్టమూరు(వాకాడు) : చిట్టమూరు మండలం మల్లాంలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ హుండీ నుంచి రూ.4.81 లక్షల ఆదాయం వచ్చినట్టు చైర్మన్ సీహెచ్ సాయికుమార్‌రెడ్డి తెలిపారు. సిబ్బంది మంగళవారం ముండీలోని కానుకలను లెక్కించారు. గడిచిన ఆరు నెలల కాలంలో భక్తులకు స్వామికి రూ.4,81,844లు సమర్పించినట్టు కార్యక్రమంలో ఈవో శశాంక్‌కుమార్, ఎండోమెంటు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై దృష్టి పెట్టండి

చిల్లకూరు : సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పించాలని తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. ఆయన మంగళవారం వీఆర్వోలు, బీఎల్వోలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్దా దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ర్యాంపులు, తాగునీరు, విద్యుత్ ఉండేలా చూడాలన్నారు.

కౌమార దశలో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

గూడూరు రూరల్ : విద్యార్థినులు కౌమార దశలో ఆరోగ్యంపై దృష్టి సారించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ వైద్యులు రోహిణి తెలిపారు. పట్టణంలోని మినీ గురుకులంలో మంగళవారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యుక్త వయస్సు వచ్చే సరికి బాలికల్లో పలు సమస్యలు కలుగుతాయన్నారు. వాటి గురించి తల్లిదండ్రుల తో చర్చించాలన్నారు. చదువుతో పాటు క్రీడలకూ కొంత సమయం కేటాయించి శరీరానికి అలసట కలిగించే పనులు చేయాలన్నారు. అప్పడే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని పేర్కొ న్నారు. అనంతరం కంటి, దంత పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గంగాధర్‌రెడ్డి, నారాయణ, సత్యశ్రీ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్, అధ్యక్షుడు సనత్‌కుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, నాసిన నాగులు, గిరిబాబు, సిద్దారెడ్డి, పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్

(Sponsored by Canara Bank)

ప్రాంతీయ కార్యాలయం, వెంకటరామాపురం, డి.నెం.15/496, వార్డు నెం.15, నెల్లూరు, సెల్ నెం.94901 58030

[illegible] తేది.28-03-2024 గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, [illegible] రూ.25,000/- ధరావత్తు తేది.28-03-2024 మధ్యాహ్నం 1.00 గంటలలోగా [illegible]

క్ర.సం.	బ్యాంకు శాఖ	ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు	బంగారు గ్రా.లో
1	[illegible]	[illegible]	[illegible]	44.00
2	[illegible]	[illegible]	[illegible]	61.00
3	[illegible]	[illegible]	[illegible]	42.50
4	[illegible]	[illegible]	[illegible]	8.00
5	[illegible]	[illegible]	[illegible]	76.80
6	[illegible]	[illegible]	[illegible]	55.70
7	[illegible]	[illegible]	[illegible]	24.00

సం/-రీజనల్ మేనేజర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు